మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



### సిఎం కృతజ్ఞత సభకు వెళ్లిన ఉపాధ్యాయుల

## బస్సులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**గద్వాల ,ఆగష్టు 2 ప్రభాతవార్త :** ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమానికి జిల్లా నుండి విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు బయలుదేరే బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్. శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖీ సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం ఉదయం జోగులాంబ గద్వాల జిల్లా విద్యశాఖ పరిధిలో మొత్తం 360 మంది ఉపాధ్యాయులు జిల్లా ఐడిఓసి కార్యలయం నుండి తొమ్మిది (9) ప్రత్యేక బస్సుల్లో అందరు హైదరాబాద్ కి వెళ్తున్నట్లు కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా విద్యశాఖ తదితరులు పాల్గొన్నారు.



సిఎం సభకు వెళ్ళే బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సంతోష్

## బాల కార్మికుల విముక్తి

**ఆపరేషన్ ముస్కాన్ 10 విజయవంతం**

**సిబ్బందిని అభినందించిన ఎస్పీ జానకి ధరావత్**

**పిల్లలను పనిలో పెట్టొద్దు అంటూ తల్లిదండ్రులకు అవగాహన**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 02 ప్రభాతవార్త :** ఆపరేషన్ ముస్కాన్ 10 కార్యక్రమం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 58 మంది బాల కార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని ఎస్పీ డి. జానకి తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ 10లో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ టీం సిబ్బంది పనితీరును ఎస్పీ అభినందించారు. జులై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ 10 కార్యక్రమం ద్వారా జిల్లాలో 58 మంది బాల కార్మికులను రెస్క్యూ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలతో పాటుగా బాల కార్మికులుగా పని చేస్తున్న చిన్నారులు,అక్రమ రవాణాకు గురవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించామన్నారు. జులై 1 నుంచి 31 జులై వరకు 58 మంది బాల కార్మికులకు విముక్తి కలిగించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లేబర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ఎన్‌జిఒస్, పోలీస్ అధికారులతో కలిపి టీం ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ బాల కార్మికులను రిస్క్ చేయడం గొప్ప విషయమని తెలిపారు. సంతోషంగా చదువుకుంటూ ఆట పాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రిస్క్ చేసిన బాలల పునరావాసం, విద్యను కల్పించేలా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆపరేషన్ ముస్కాన్ టీమ్ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## కలెక్టర్ ఫొటోతో ఫేక్ వాట్సాప్..

**- నకిలీ అకౌంట్‌పై అప్రమత్తంగా ఉండాలి**

**- హెచ్చరించిన ఎస్పీ జానకీ ధరావత్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2 ప్రభాతవార్త:** కలెక్టర్ ఫొటో పేరుతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి సామాజిక మాధ్యమాల్లో మెసెజ్‌లు చేస్తున్న వారిపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జానకీ ధరావత్ హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు మితిమీరి పోతున్నారు. ఏకంగా కలెక్టర్ పేరుతోనే వాట్సాప్ అకౌంట్ క్రియేట్ చేసి మెసేజ్‌లు పంపడంతో గుర్తించిన పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఈమేరకు మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి నకిలీ అకౌంట్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈమేరకు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. కలెక్టర్ విజయేంద్ర బోయి పేరుతో ఆమె ఫొటోతో జత చేసి +9478460 5962 నెంబర్ వాట్సాప్ అకౌంట్ సృష్టించారని ఆమె తెలిపారు. ఈ నకిలీ నెంబర్‌తో ఎవరైనా ఫోన్ చేసినా, మెసెజ్ చేసినా అప్రమత్తంగా ఉండాలని స్పందించవద్దని సూచించారు. ఇలాంటి ఫేక్ నెంబర్‌పై ఎవరైనా కాల్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.




కలెక్టర్ పేరుతో క్రియేట్ చేసిన ఫేక్ వాట్సాప్ అకౌంట్

## సీఎంని కలిసిన గద్వాల ఎమ్మెల్యే

**గద్వాల ఆగష్టు 2 ప్రభాతవార్త :** సీఎం రేవంత్ రెడ్డిని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం కలిశారు. జూబ్లీహిల్స్ లోని సిఎం రేవంత్ రెడ్డి ఇంటికి మంత్రి జూపల్లి కృష్ణా రావుతో కలిసి వెళ్లరు. గురువారం గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ఇంటికి మంత్రి జూపల్లి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ లు వెళ్లిన విషయం విధితమే ఇటీవలే కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తిరిగి బిఆర్ఎస్ లోకి వెళ్లారంటూ ప్రచారంతో భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. గురువారం మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డిలు గద్వాల ఎమ్మెల్యే ముగ్గురు జూపల్లి వాహనంలో సిఎం ను కలిసేందుకు గద్వాల నుండి హైదరాబాద్ వెళ్లారు. అనివార్య కారణంగా సిఎం ను కలువ లేదు. శుక్రవారం ఉదయం సిఎం రేవంత్ రెడ్డిని మంత్రి జూపల్లి తో పాటు ఇద్దరు ఎమ్మెల్యే లు సిఎం ను కలిసి ఫోలోలు దిగారు. అక్కడి సిఎం రేవంత్ రెడ్డి కారులోనే మంత్రి జూపల్లి ఎమ్మెల్యే లు కృష్ణ మోహన్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి లు అసుంబ్లీ కీ వెళ్లారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విదాల సహకారం ఇస్తాను అని సిఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కీ హామీ ఇచ్చినట్లు సమాచారం.



సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే చిత్రంలో మంత్రి జూపల్లి ఎమ్మెల్యే మధుసుధన్ రెడ్డి

# మాఫీ మాకు వర్తించదా..?

- ఆధార్ లింక్,అకౌంట్ సమాచారంలో లోపం
- వీపనగండ్ల మండలంలో సుమారు 400మంది అనర్హులుగా గుర్తింపు
- రుణమాఫీ కోసం కార్యాలయాల చుట్టూ రైతన్నల ప్రదక్షిణలు..
- ఎటూ తేల్చలేకపోతున్న అధికారులు



గ్రామ వ్యవసాయ అధికారికి దరఖాస్తులు ఇస్తున్న రైతులు

**వీపనగండ్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నప్పటికీ కొన్ని నిబంధనలు వల్ల అర్హత కోల్పోతున్నారు. రైతుల రుణాలు బ్యాంకుల లో మాఫీ కాక బ్యాంక్ అధికారులకు లిస్టులు రాక అనేక ఇబ్బందులు పడుతూ రైతులు బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము 2018 నుంచి 2023 మధ్యలో రుణాలు బ్యాంకుల నుండి తీసుకునేటటువంటి రైతులకు రెండు లక్షల రుణమాఫీ వర్తింప చేస్తున్నట్లు కటాఫ్ తేదీలు ప్రకటించి విధి, విధానాలు రూపొందించారు. ఇప్పటికే రూ.లక్ష, రూ.1,50,000 వరకు రుణమాఫీ కాగా, మూడోవిడుత మాఫీ కావాల్సి ఉన్నది. జులై 18 నుండి ఈ కార్యక్రమం మొదలు పెట్టిన విషయము తెలిసిందే. అయితే లక్ష రూపాయల రుణమాఫీ 150000 రుణమాఫీ వచ్చే వరకు రైతులు రూ.70,000, రూ.50,000,రూ.30,000 తీసుకున్న రైతులకు కూడా రుణ మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అయితే అందులో ఆధార్ కార్డు బ్యాంకులకు సరిగా లింక్ లేదని, అకౌంట్లు సరిగా లేకపోవడం దానితో పాటు రెన్యువల్ చేసుకున్న వారికి కూడా మాఫీ రాలేదు. పాసు బుక్కులో తప్పులు ఉన్నాయంటూ అధికారులు చెప్పడంతో సరిచేసుకునేందుకు రైతులు వ్యవసాయ అధికారుల చుట్టూ ఆధార్‌కార్డు,బ్యాంకు పాస్ బుక్ తర్వాత బ్యాంకు స్టేట్‌మెంట్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగడమే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో పెండింగ్ దరఖాస్తులు మొత్తం పెరిగిపోతున్నా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. వీపనగండ్ల మండలంలో ఆరు క్లస్టర్లు ఉండగా ఒక్కో క్లస్టర్లో దరఖాస్తులు పరిశీలిస్తే మొదటి విడత లక్ష రూపాయలు రెండో విడత 1,50,000 రుణమాఫీ లో దానికి అర్హులు అయినప్పటికీ పేర్లు రాణి రైతులుఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వాళ్ల 400కు పైగా ఉన్నారు. ఇంకా కొందరు వ్యవసాయ అధికారులతో పేర్లు చూసుకొని దరఖాస్తులు అందజేసివారు మరికొందరు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తు వివరాలు వీపనగండ్ల క్లస్టర్లో మొత్తం దరఖాస్తులు 177 గోపల్ దిన్నె క్లస్టర్లో గోపాల్‌దిన్నె, గోవర్ధనగిరి, రంగవరం గ్రామాలు కలిపి 68 దరఖాస్తులు, కల్వరాళ్ల క్లస్టర్లో కల్వ రాళ్ళ సంగినేని పల్లి కలిపి 32 దరఖాస్తులు, బొల్లారం క్లస్టర్ లో బొల్లారం వల్లభాపురం కొర్లకుంట గ్రామాలు కలిపి 55 దరఖాస్తులు, తూముకుంట క్లస్టర్లో తూముకుంట సంపత్‌రావు పల్లి రెండు గ్రామాలకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చినట్లు ఆయా క్లస్టర్ల ఏఈఓలు తెలిపారు. అయితే ఇంకా ఇవి రెండు లక్షల రుణమాఫీ వచ్చే వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా రుణమాఫీ కానీ కొంతమంది రైతులు వ్యవసాయ అధికారుల దగ్గరికి వచ్చి సమాచారం తెలుసుకొని వారి యొక్క వివరాలు అందజేయనటువంటి వారు కూడా ఉన్నారని తెలిపారు. అయితే ప్రభుత్వము దరఖాస్తులు తీసుకోమని చెప్పింది తప్ప ఇవి ఎప్పుడూ క్లియరెన్స్ కోసం సమయం ఇస్తుందో తెలియదని అధికారులు చెబుతున్నారు. అయితే రైతులు ప్రభుత్వం నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా నిబంధనలు లేకుండా రైతులకు అప్పులు మాఫీ చేసే పరిస్థితి లేదని గతంలో కూడా లక్ష రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పటికి దాదాపు 50శాతానికి పైగా మాఫీ కాకపోగా రైతులు బ్యాంకులకు తమ అప్పులు మాఫీ అయితదని ఎదురుచూపులు తప్ప అప్పులు మాత్రం మాఫీ కాలేదదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చినప్పటికి రైతులకు సరిగ్గా రుణమాఫీ జరగలేదు నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి ప్రభుత్వ కార్యాలయం చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి ఏర్పాటు చేశారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు వర్షాకాలం ప్రారంభమై దుక్కులు దున్నుకునే నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. అయితే ఆ పనులను వదులుకొని బ్యాంకర్ల చుట్టూ వ్యవసాయ కార్యాలయాలు తిరగడమే అవుతుంది కానీ సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెలలో 15 వ తేదీ వరకు జరిగే రెండు లక్షల రుణమాఫీలో కూడా ఇదే విధంగా నిబంధనలు పెట్టి కొర్రీలు పెడితే సమస్య పరిష్కారం కాకపోగా జటిలమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్లు ఏవైతే లిస్టులు ప్రభుత్వానికి పంపించారు. ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం ఆ లీస్టులను పరిశీలించి రుణమాఫీ కి బడ్జెట్ కేటాయించిందో ఆ ప్రకారంగా కొర్రీలు లేకుండా రుణమాఫీ చేయాల్సిన అవసరం ఉంది అంతేకాక వీపనగండ్ల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు కు ఇప్పటివరకు రుణమాఫీ లిస్టు రాకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే రుణమాఫీ లిస్టును బ్యాంకుకు ప్రభుత్వం అందజేయాలని రైతులు కోరుతున్నారు. గురువారం వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్ ఐఓబి మేనేజర్ ను కలిసి రైతుల పరిస్థితులు వివరించారు. ఈ రకంగా కొన్ని సమస్యలు ఉత్పన్నం కావడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వీటిని ప్రభుత్వం పరిశీలించి తక్షణమే ప్రతి అర్హులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా 2018 కటాఫ్ తేదీని ప్రకటించకుండా అంతకన్నా ముందు కూడా రైతులు అప్పులు తీసుకొని కట్టలేక పెండిగ్‌లో ఉన్నవి వాటిని కూడా ప్రభుత్వం పరిశీలించి రుణమాఫీకి ఆదేశించాలని రైతులు కోరుతున్నారు.



ఐ.ఓ.బి బ్యాంక్ మేనేజర్ తో సమస్యలు తెలియజెస్తున్న రైతులు

## చిట్టి చేతులు.. చక్కనా నాట్లు..



చిట్టి చిట్టి చేతులతో వరినాట్లు వేసి..పొలం దున్ని, సాగు చేసి, విత్తనాలు, ఎరువుల వేసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మక్తల్ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం విజ్ఞాన యాత్రలో భాగంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మక్తల్ శివారులో పంట చేలల్లో పర్యటించి వ్యవసాయ పంటల సాగు, ఎరువుల వాడకం, పనిముట్ల పనితీరు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల పిఇటి జగదీష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

*- మక్తల్,ఆగస్టు 02 ప్రభాతవార్త*



## ఫ్రైడే డ్రైడే..!

**మున్సిపల్ సిబ్బంది,అంగన్వాడి, ఆశా వర్కర్లు**

**వార్డుల్లో ఇంటింటికి తిరగాలి...!**

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ..**

**రోగాల నుండి బయటపడాలి...!**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్**



ఇందిరా కాలనీ వాసులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 2 ప్రభాతవార్త :** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రతి ఫ్రైడే డ్రైడే లో భాగంగా శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 5వ వార్డు, 18 వ వార్డుల్లో జరుగుచున్న డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు వార్డుల్లో – మిగతా4లో..

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో 2 ఆగస్టు ప్రభాతవార్త:** జిల్లాలో స్వచ్ఛ దనం పచ్చ దనం కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో కృషి ,చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వి.సి హాల్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి ఈ నెల 5నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వెబెక్స్ సమావేశం సమావేశం నిర్వహించి ఏం.పిడిఓలు,ఎం పి.ఓలు తహశీల్దార్ లు విఓలు ,పంచాయతీ కార్యదర్శులు ,ఆశా,ఆంగన్ వాడి వర్కర్‌లకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 5 నుండి 9 వరకు ఐదు రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో రోజువారీగా చేపట్టాల్సిన పనులపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ పటిష్టంగా జరుగుటకు మండల స్థాయిలో జిల్లా పరిషత్ సీఈఓ,డిఆర్డీఓ పట్టణాల్లో మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు.స్థానిక ప్రజా ప్రతి నిధులు ,స్వయం సహాయక సంఘాల ,యూత్ ,వార్డు కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాల న్నారు.వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్ వ్యాధులు ,ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపూ అవగాహన కల్పించాలన్నారు.

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



అధికారులతో వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

ప్రభుత్వ సంస్థలు,పాఠశాలలు ,అంగన్‌వాడీలు ,వసతి గృహాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,బస్టాండ్లలో పారిశుధ్య పనులతోపాటు ,ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మురుగు కాలువలను శుభ్రం చేయించాలన్నారు .నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు .తాగు నీటి వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంకు శుభ్రత ,మంచినీటి సరఫరా,నిర్ణీత మోతాదులో క్లోరికేషన్ చేసేలా చూడాలని ,300 చదనపు గజాల ప్లాట్ ఉన్న భవనాలు వర్షపు నీటి నిలువ ఏర్పాట్లను చేయాలని అన్నారు . సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు ,గ్రామాలలో ఫివర్ సర్వే నిర్వహణ,దోమల నివారణకు అయిల్ బాల్స్‌ను తయారు చేయించి మురుకి నీటి నిలువలలో వొదిలే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

వన మహోత్సవం కింద గ్రామ పంచాయతీలు ,మునిసిపాలిటీలు పట్టణాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు .అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పును పంపిణీ చేయాలన్నారు .కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .

### విద్యార్థులకు నాణ్యమైన

## విద్యనందించాలి

**విద్యార్థులందరూ ఏకరూప దుస్తులను**

**తప్పక ధరించాలి : జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



4లో..

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

## కనీస వేతనం అందజేయాలి..

**జడ్చర్ల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మధ్యాహ్న భోజన కార్మికులు**



తహసిల్దార్ వినతి పత్రం సమర్పిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**జడ్చర్ల, ఆగస్టు 02 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.12 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులంతా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ అగ్రవర్ణాల్లో ఉన్న పేద విద్యార్థులే మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించి ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు కోరిందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 2023 సెప్టెంబర్ నుండి కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం అల్పాహారం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని నెలలు తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ప్రభుత్వం 2000 పెంచుతామని దాన్ని కూడా సక్రమంగా అమలు చేయకపోగా పైగా రాగి జావా కాసి పోయాలంటున్నారని పేర్కొన్నారు. నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు పదివేల వేతనం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కాటన్ బట్టల యూనిఫామ్ ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌసల్య, పద్మ, లక్ష్మమ్మ, అంజమ్మ, స్వప్న, జంగమ్మ, అనిత, షబానా, నాగమ్మ, యాదమ్మ, అన్నపూర్ణ, పార్వతమ్మ, కమలమ్మ, వెంకటమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

## నిలువ నీటి ద్వారానే అంటూ వ్యాధులు మున్సిపల్ కమిషనర్ వెల్లడి

**ఆత్మకూర్ ఆగష్టు2 ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాలం సీజన్లో నిలువ నీటి ద్వారానే ప్రజలకు అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ దేవి తదిత రులు విజ్ఞప్తి చేశారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మున్సిపల్ పట్టణమైన ఆత్మకూరులోని ఏడవ



వార్డులో కమిషనర్ చైర్మన్ తదితరులు పర్యటించి అంటువ్యాధుల ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణ ప్రజలు నిలు వనీటిని ఏ మాత్రం దరిచెరనియకుండా అంటు వ్యాధులు తరిమికొట్టాలని పరిసరాలను పరి శు భ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవించగలుగుతారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వర్షా కాలం సీజన్లో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సైతం నిలువ నీటిని నిలువ చేయకుండా మున్సిపల్ పాలకవర్గం చేస్తున్న చర్యలకు ప్రజల సహకరించి తోడ్పాటును అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, చైర్పర్సన్ గాయత్రీ ,రవికు మార్ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్లు రామకృష్ణ ,విజయభాస్కర్ రెడ్డి, బేగం నాగలింగేశ్వర్ రెడ్డి ,యాదమ్మ తదితరులతో పాటుగా పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రజా ప్రతినిధుల నిర్బంధన..

**ముందస్తు అరెస్టులు ఎంతవరకు సమంజసం : పెబ్బేరు సర్పంచుల సంఘం ఫోరం**

**పెబ్బేరు ఆగష్టు 2 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలం గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన పనులు, సొంత డబ్బులతో పూర్తి చేసిన సర్పంచు ల పాలన సమయం ముగిసినప్పటికి పెండింగ్ బిల్లుల సమస్యలపై రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ దగ్గర శాంతి యుత నిరసన కొరకు వెళుతున్న వివిధ గ్రా



మాల సర్పంచులను పెబ్బేరు బైపాస్ దగ్గర పెబ్బేరు పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం అని చెప్పేదేమో మాది ప్రజాపాలన చెసేదేమో ముందస్తు అరెస్టులు అని పెబ్బేరు మండలం సర్పంచుల ఫోరం ఈసందర్భంగా వాపోతూ ముందుగా గ్రామాల అభివృద్ధి కొరకు చేసిన పనులకు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించి ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగింది. ఇట్టికార్యక్రమంలో పాల్గొన్న వనం రాములు, జి రాజవర్ధన్‌రెడ్డి, జూదం వెంకటేష్, గుడిసె మధు, ఎస్ గట్టయ్య, లాలునాయక్ ని ముందస్తుగా అరెస్టు చేసి పెబ్బేరు పోలీస్‌లు.

## ప్రతి గల్లిలో సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలి

**పెబ్బేరు ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి**

**పెబ్బేరు ఆగష్టు 2 ప్రభాతవార్త :** సుగురు గ్రామంలో కొత్త చట్టాల అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పెబ్బేరు పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ రెడ్డి వచ్చి చాలా క్షుణ్ణంగా చట్టాలను వాటివల్ల పరిణామాలు ఎలా ఉంటాయి అన్న విషయాలు చాలా నిదానంగా వివరించారు. అలాగే ఊరిలో సిసి కెమెరాలు అన్ని వీధులు కవర్ అయ్యేలా పెట్టుకోవడం గ్రామస్థుల అందరి బాధ్యత అన్నారు. దాని వల్ల



ఊరు నిఘా పరిధిలో ఉంటుంది అని చెప్పారు. అలాగే సైబర్ నేరగాళ్ల గురించి వాళ్ళు చేసే మోసాల గరించి జాగ్రత్తగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సినియర్ నాయకులు ఎర్రవట్టి నరసింహ నాయుడు, దేశోల్లా వెంకటేష్, సితారవెంకటేశ్వర్లు, గోవిందు మన్యం, రామ్ లక్ష్మణ్, షేణ్మచ, నందీశ్వర్, శ్రీను, రాజు ,కురుమన్న ,సహదేవుడు, విష్ణు, అయ్యాలు పూలేందర్ , గుణమోని స్వామి, చాకలి జయన్న పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివి

**ఇటిక్యాల ఆగస్టు 2 ప్రభాతవార్త:** బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం వంటివని మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్‌వైజర్ పరమేశ్వరి, గ్రామ ఏఎన్ఎం మహేశ్వరి, గర్భిణి , బాలింతలకు వివరించారు. గురువారం మండల పరిధిలోని ఉదండాపురం గ్రామపంచాయితీ వద్ద గ్రామంలోని 3 అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతపై వివరిస్తూ తల్లిపాల వలన బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లులకు కలిగే లాభాలు, అలాగే బిడ్డకు కలిగే లాభాలను గర్భిణీ , బాలింతలకు వాటి ప్రాధాన్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మండల సూపర్‌వైజర్ పరమేశ్వరి, ఏఎన్ఎం మహేశ్వరి, అంగన్‌వాడి టీచర్లు పద్మమ్మ, పుష్పవతి, సుంకులమ్మ, ఆశాకార్యకర్త సువార్తమ్మ మహిళలు తదితరులు ఉన్నారు.

# ఊరూరా సంబరాలు..!!

- అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు..
- పార్టీల కతీతంగా నాయకుల ఊరేగింపులు..ర్యాలీలు..



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోరింగ్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు

**భూత్పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఎస్సీల వర్గీకరణకు సుప్రీం కోర్టు గురువారం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తమ ఎన్నో ఏళ్ల కల ఫలించిందని, చిరకాల వాంక్ష తీరిందని పేర్కొంటూ ఎస్సీలు శుక్రవారం ఊరూరా సంబరాలు నిర్వహిస్తున్నారు. బాణాసంచాలు పేలుస్తూ, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహిస్తూ తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామగ్రామాన ఉన్న బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు నిర్వహిస్తున్నారు. పార్టీలకతీతంగా నాయకులు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఇదేక్రమంలో భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన దళిత నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు కూడళ్లలో చేరి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయం నెరవేరిందని పేర్కొంటూ సంబరాలు నిర్వహించారు. భూత్పూర్ జాతీయ రహదారి-44కూడలిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పాటు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోరింగ్ నర్సింహులు నేతృత్వంలో దళిత నాయకులు గడ్డం ప్రేమ్, గడ్డం రాములు, మండి ఆటో వెంకటయ్య, బజార్ పరుశురాం, గడ్డం యాదయ్య, గడ్డం డీలర్ నర్సింహ్మా, గడ్డం మునయ్య, గడ్డం బీమస్వామి, మేతరి రాము, మండి రాము, మండి అంజి, జగన్, యాదయ్య, శ్రీశైలంలతో పాటు వివిధ పార్టీల నాయకులు సత్తూర్ నారాయణగౌడ్(బీఆర్ఎస్), బోరింగ్ నర్సింహులు, హరియా నాయక్, బజార్ పరుశురాం, మంగలి వెంకట్ నారాయణ (కాంగ్రెస్), సుదర్శన్‌రెడ్డి, ఫారూఖ్‌హుస్సేన్, రాము(బీజేపీ) తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసేంత వరకు సిపిఎం పోరాటం ఆగదు

**గద్వాల ,ఆగష్టు 2 ప్రభాతవార్త :** అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసేంతవరకు సిపిఎం పార్టీ వారికి అండగా ఉండి పోరాడుతుందని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. రెండు పడక గదుల ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గంజిపేట చింతలపేట మద్రాస్ పేట వార్డులలో పర్యటించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్దిదారునికి రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేసేంత వరకు పేద ప్రజలకు అండగా సిపిఎం పోరాడుతుండని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో కాలయాపన సరికాదని దీనివల్ల విలువైన ప్రజాధనం సమయం వృధా అవుతుందని అన్నారు. జిల్లా అధికార మంత్రాంగము స్థానిక ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తులను పరిశీలించి పూర్తి స్థాయిలో విచారణ పూర్తయిన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికి రెండు పడక గదుల ఇళ్లను అందజేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కొంతమంది లబ్ధిదారులు అద్దెలు చెల్లించలేక శిథిలావస్థలో ఉన్న



సంబంధించిన వివరాలు సేకరిస్తున్న అధికారులు

గృహాలలో నివహిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పడుతున్న బాధలను అర్థం చేసుకొని వెంటనే లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడే పార్టీగా లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసేంతవరకు ప్రజలకు అండగా ఉండి ,ఇవరి వరకు సోరాడుతామని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తక్షణం ప్రారంభిస్తేనే పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయడానికి సమయం పడుతుందని వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు బద్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు కనీస వేతన కూలి ఇవ్వాలి

**అమరచింత ఆగష్టు 2 ప్రభాతవార్త :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతన కూలి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ డిమాండ్ చేశారు శుక్రవారం అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామ వ్యవసాయ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ కూలీలకు ప్రతి ఏడాది కనీస వేతన కూలి పెంపు కోసం పార్లమెంటులో ఆమోదం తెలిపి బోర్డుకు పంపిస్తే వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు నిర్ణయించిన హక్కు ఉండేదని ఆయన అన్నారు, కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ కూలీల కూలి రేట్లు పెంపు బోర్డులు పూర్తిగా రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం



అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామ వ్యవసాయ కూలీలతో మాట్లాడుతున్న అజయ్

పార్లమెంటు సమావేశాలలో వ్యవసాయ కూలీలకు కనీస వేతన సమగ్ర చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి 12,000 ఇస్తామని ఎన్నిక వాగ్దానం చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రేషన్ దుకాణంలో 14 రకాల వస్తువులు, పెన్షన్లు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఏడు మాసాలు దాటిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చంద్రప్ప తాండ గిరిజనులకు తాగునీటి వసతి కల్పించాలి

**పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం వినతి పత్రం**

**అమరచింత ఆగష్టు 2 ప్రభాతవార్త :** అమరచింత మండల పరిధిలోని చంద్రప్ప తాండ గిరిజనులకు మంచినీటి వసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, కర్ణాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతూ, చంద్రప్ప తాండ గిరిజనులకు మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు అనేకసార్లు విన్నవించిన ఫలితం లేదని ఆయన అన్నారు. వెంటనే అధికారులు చంద్రప్ప తాండలో పర్యటించి గిరిజనులకు త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే గిరిజన తాండలో మురుగు కాలువలు ఇష్టానుసారంగా నిర్మాణం చేసి మురుగు కాలువల నీరు నిలువ వల్ల తాండల్లో విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని తక్షణమే అధికారులు డ్రైనేజ్ శుభ్రపరచాలని తాండల్లో





సమస్యల పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం

విద్యుత్ ఓల్టేజ్ సమస్యను పరిష్కరించానలి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, సంతోష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మహేష్ నాయక్, హర్యానాయక్, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరమైన రక్షణ ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ డిమాండ్

**గద్వాల ఆగష్టు 2 ప్రభాతవార్త :** రవాణా రంగ కార్మికులకు చట్టపరమైన రక్షణ కల్పించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన రవాణా రంగా కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 85% ప్రయాణికులను 65% వస్తువులను రోడ్డు రవాణా ద్వారా రవాణా రంగా కార్మికుల చేరవేస్తున్నారని కానీ వీరికి చట్టపరమైన రక్షణ ఉద్యోగ భద్రత లేదన్నారు. దేశ జిడిపిలో రవాణా రంగం ద్వారా 4.5 శాతం సమకూరుస్తున్న రవాణా రంగా కార్మికులకు కేంద్ర ప్రభుత్వం గత దశాబ్ద కాలంగా ఎటువంటి సంక్షేమ పథకాలు చేపట్టకపోవడం దారుణన



కార్మికుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు వెంకట్ స్వామీ

అన్నారు. తీవ్ర నష్టాన్ని తెచ్చే హిట్ అండ్ చట్టాన్ని తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యం.వి. యాక్ట్ 2019 సవరణ చట్టాన్ని అమలు చేయబోమని బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెట్టాను రండి చట్టాన్ని ఉపసంహరించుకునేంతవరకు కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ను ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా 5 లక్షలు ఇవ్వాలని ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోయిన రవాణా రంగ కార్మికులకు బీడీ నేత చేనేత కార్మికులను ఇస్తున్నాట్టుగానే నెలకు 4500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రవాణా రంగ కార్మికులు శేక్షావలి చిన్న నరసింహ అశోక్ దేవరాజ్ ప్రభుదాస్ నాగేష్ అశోక్ బిచుపల్లి పరుశురాముడు మధు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తూర్ నారాయణగౌడ్



అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తూర్ నారాయణగౌడ్

## మైసమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల..!!



**భూత్పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని ఫతేపూర్ మైసమ్మను శుక్రవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దర్శించుకున్నారు. మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భూ త్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరే శేఖర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, సత్తూర్ అశోక్‌గౌడ్, మేకల సత్యనారాయణ, రాము రాథోడ్, గడ్డం ప్రేమ్‌కుమార్, ప్రభాకర్ గౌడ్, ఆగిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



**ఇటిక్యాల ఆగస్టు 2 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తి పీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పురేందర్ కుమార్ అర్చకులు ఆనంద్ శర్మ వారిచే ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ పురేందర్ కుమార్, అర్చకులు ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత తహశీల్దారుగా బి రమేష్ రెడ్డి

**అమరచింత ఆగష్టు 2 ప్రభాతవార్త :** అయరచింత మండలనూ తన తహశీల్దారుగా బి రమేష్ రెడ్డి శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అమరచింత మండల తహశీల్దారిగా విధులు నిర్వ



హిస్తున్న షేక్ చాంద్ బాషా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగానూ తన తహశీల్దార్ బి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.

## 2 రోజులు శిక్షణకు కార్మికులు తరలిరావాలి



**ఇటిక్యాల ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఈ నెల మూడో తేదీ శనివారం, ఆదివారం తేదీలలో నాగర్‌కర్నూల్‌లో జరిగే ఏఐటీయూసీ శిక్షణ కార్యక్రమాలకు సంఘం నాయకులు, కార్మికులు, హాజరై విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి ఆశన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జింకలపల్లిలో స్టేజిలో హమాలీ కార్మికులతో కలిసి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్మిక చట్టాలు, వారి భద్రత తదితర అంశాలపై నిపుణులతో అవగాహన కార్యక్రమాలు వివరించడం జరుగుతుందని శిక్షణకు ఏఐటీయూసీ సంఘం నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు పరుశరామ్, కార్యదర్శి నాగరాజు, బిచుపల్లి ఆంజనేయులు, వెంకటేశ్, రాము, వీరన్న, కార్మికులు, తదితరులు ఉన్నారు.

# బిడ్డకు తల్లిపాలు అమృతం

## విజయవంతంగా కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



**అయిజ ఆగష్టు 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో నీ అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ తెల్లమ్మ వారోత్స వాలకు హాజరై గర్భిణీల కు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత పై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా ముర్రు పాలతో చిన్నారులకు రోగనిరోధక శక్తి పెంపొందుతుందని కాను పై గంటలోపె పిల్లలకు పాలు పట్టించాలని వారికి సూచించారు. ఇది చాలా వల్ల బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో అభించే సొష్టికా హారాన్ని బాలింతలు గర్భిణీలు చిన్నారులకు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. దీంతో పాటు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని బాలింతలకు గర్భిణీలకు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏఎస్ఎం వజ్రాలిలా, గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు ఆశలు ఆయాలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల, ఆగస్టు 02 ప్రభాతవార్త:** తల్లిపాల వారోత్స వాలలో భాగంగా శుక్రవారం మండలంలోని సదగోడు, లక్ష్మాపూర్, గుట్టమీది తండాతోపాటు అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో గృహ సందర్శన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సూపర్‌వైజర్ బిపాషా మాట్లాడుతూ ఇంటిలో ఉండే తల్లులకు ముర్రు పాలపై అవగాహన కల్పించారు. ప్రతిబిడ్డ పుట్టిన ఆరగంటలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు. తల్లి పాలు పిల్లలకు శ్రేయస్కరమని అన్నారు. ఆసుపత్రి సందర్శన పుట్టిన తర్వాత గంటలోపే తల్లిపాలనుపిల్లలకు ఇవ్వాలంటూ, వాటి ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌తో పాటు అంగన్‌వాడి కార్యకర్తలు సావిత్రి, అప్పోజు పద్మ, శారద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిమిత వేగంతో అనర్థాలు తప్పవు



మాట్లాడుతున్న సిఐ చంద్రశేఖర్

**మక్తల్, ఆగస్టు 02 ప్రభాతవార్త:** వాహనదారులు పరిమిత వేగంతోనే తమ వాహనాలను నడిపి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అలా కాకుండా అపరిమితవేగంతో వెళితే అనర్థాలు తప్పవని మక్తల్ సిఐ జి. చంద్రశేఖర్ అన్నారు. మక్తల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని 20 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్న నేపథ్యంలో ఆటలలో ఎక్కువ మంది కూలీలను ఎక్కించుకోరాదన్నారు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంత వరకే ప్యాసింజర్‌లను ఎక్కించుకోవాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్‌లు డ్రైవింగ్ చేయరాదనితెలిపారు. తనిఖీలో మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే



12వ వార్డులో డ్రైడే నిర్వహిస్తున్న నాయకులు అధికారులు

**కొత్తకోట ఆగష్టు 2 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 12 వ వార్డు లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించామని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్ తెలిపారు. ఆ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి రాములు యాదవ్ తో కలిసి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి చుట్టుముట్టు పరిసర ప్రాంతంలో శుభ్రత పరిశుభ్రత ను పాటించాలని కోరారు. పగిలి పోయిన తొట్టిలో నీటిని నిల్వ ఉంచకూడదని వాటిని ఎప్పటికప్పుడు నీటిని తీసెయ్యాలని కోరారు. మురుగు నీళ్ళు కూడా ఇంటీ ముందు ఉండకుండా చూసుకోవాలని వాటి ద్వారా దోమలు వస్తాయని దోమ కాటు ద్వారా అనేక వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త పాటించాలి



**ఉప్పునుంతల, ఆగస్టు 02 ప్రభాతవార్త:** సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రలు పాటించాలని వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని వెల్టూరు హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో పలు కాలనీలో తిరుగుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు ఎప్పటికప్పుడు తోడేయాలని, నీటినిల్వ ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలో మురుగు కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్‌ను కాల్ చేశారు. అదేవిధంగా మురుగునీరు నిలువలపై గ్రామ పంచాయతీ వారు ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు అందించే ట్యాంకర్లలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని చిన్న పిల్లలకు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరికైనా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని, అలా వచ్చిన వెంటనేస్థానికంగా ఉన్న ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య అధికారిణి డా. నవ్య, ఎఎన్ఎంలు రమాబాయి, జ్యోతి, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను సన్మానించిన బిజెపి నాయకులు

**ఉప్పునుంతల, ఆగస్టు 02 ప్రభాతవార్త:** స్థానిక తహసిల్దార్ సునితను శుక్రవారం మండల బిజెపి నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సనా మ్మనించిన వారిలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఏళ్ల సురేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ మహేష్ యాదవ్, మండల బూత్ అధ్యక్షు లు మేడమోని రాజు, మేకలశివ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

◆ కాంగ్రెస్ నాయకురాలు సిబి శ్రీపూజిత

◆ క్రిస్టియన్ కాలనీలో వన మహోత్సవం



**మహబూబ్‌నగర్, ఆగస్టు 02 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సిబి శ్రీపూజిత అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం 48వ వార్డు క్రిస్టియన్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం 75వ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె పలువురికి మొక్కలు అందజేశారు. సిబి శ్రీపూజిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములమవుదామని కోరారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ దాగి ఉందన్నారు. విరివిగా చెట్లు ఉండడం వల్ల వాతావరణం సమతుల్యంగా మారి సకాలంలో వర్షాలు కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారి యాదమ్మ, ఆర్పీదివ్య, ఈసి అంజమ్మ, నాజియ, జయశీల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి కార్యదర్శుల సేవలు వెలకట్టలేనివి

◆ నేరెళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్‌గౌడ్ ◆ బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న దృశ్యం

**బాలానగర్, ఆగస్టు 02 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శుల సేవలు వెలకట్టలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని నేరెళ్లపల్లి గ్రామంలో వీడ్కోలు, స్వాగత సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాసులును శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే బదిలీపై గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శిగా వచ్చిన నరేందర్‌రెడ్డిని మాజీ సర్పంచ్ ఖలీల్, మాజీ కో ఆప్షన మెంబర్ జమీర్ పాషా, సుధాకర్‌గౌడ్, పాఠశాల మాజీ చైర్మన్ బిక్యానాయక్, జగత్ ప్రకాష్, మాజీఏఎంసి డైరెక్టర్ శ్రీను, యాదగిరి తదితరులు శాలువా పూలమాలలతో సత్కరించారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం



ఉప్పునుంతలలో క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఉప్పునుంతల, ఆగస్టు 02 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమని ఎమ్మార్పీఎస్ తాలూకా సీనియర్ నాయకులు చింతగాళ్ళ శ్రీను అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సాధించడం పట్ల క్షీరాభిషేకం చేశారు. గత 30 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు రేపటి వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు, వర్గీకరణ నోటిపికేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చౌట ఖాసిం, ఉప్పునుంతల మండల ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అంజి, సీనియర్ నాయకులు గొల్ల వెంకటయ్య, బొల్లె లక్ష్మణ్, గుద్దటి రాజమౌళిగాంధీ, వెంకటయ్య, మొల్గర వెంకటయ్య, గుద్దటి బాల చంద్రయ్య, కొరటికల్ మాజీ సర్పంచ్ నాగయ్య, బాలు అన్ని గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

**అమరచింత ఆగష్టు2 ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప, మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఆరో వార్డులో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలో డిఎంఆర్ ప్రభుత్వ వైద్యశాలల అధికారులు స్వచ్ఛందంగా హాస్పిటల్ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచారు. వార్డులో ప్రతి ఇంటికి అధికారులు తిరుగుతూ ఇంటి ముందర ఉన్న డ్రమ్ములు, పాత టైర్లలో వర్షపు నీళ్ళు నిల్వ ఉండడం వల్ల దోమలు ఈగల వల్ల టైఫాయిడ్, మలేరియా, తోపాటు విష జ్వరాలు వ్యాపిస్తాయని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ మాధవి, డాక్టర్ నికిత ఏఎన్ఎం శారద ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు వార్డ్ ఆఫీసర్లు ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీసీడీ వర్గీకరణ పోరాట ఫలితమే





కొత్తకోటలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**కొత్తకోట ఆగష్టు2 ప్రభాతవార్త :** ఏబీసీడీ వర్గీకరణ కేవలం మంద కృష్ణ మాదిగ పోరాటం వల్లనే సాధ్యం అయిందని ఎంఆర్‌పిఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఇశ్రాయిల్ ఆధ్వర్యంలోసమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా ఉద్యమాన్ని మంద కృష్ణ మాదిగ ప్రారంభించారని తెలిపారు. 30 ఏండ్లు నిరంతరం ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాడి విజయం సాధించడానికి చెప్పారు. ఎంఆర్‌పిఎస్ ఉద్య మంలో కొత్తకోట కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఎస్సి వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ అమలు కోసం ధర్నాకు పిలుపు నిస్తే కొత్తకోట నుండి ఢిల్లీకి వెళ్లి జంతర్ మంతర్ లో జరిగిన ధర్నాలో పాల్గొన్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ ధర్నాలు జరిగిన అక్కడకు వెళ్లి సభలో పాల్గొన్నామని తెలిపారు. ఎస్సి ఎస్టీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇచ్చిందని తెలిపారు. కృష్ణన్న తో పాటు పోరాట ఓనమాలు నేర్చుకున్న చాలా మంది మాదిగ సోదరులు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు బానిసలుగా మారి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా వివిధ కార్పొరేషన్ చైర్మన్లుగా అధికారులు అనుభవించారు. మందకృష్ణన్న మాత్రం మొక్కవోని ధైర్యంతో ఎస్సి వర్గీకరణ అనే ఏక వ్యాఖ్య తీర్మానానికి కట్టుబడి 30 సంవత్సరాలుగా ఏ పదవిని ఆశించకుండా అభినవ అంబేద్కరునిగా మిగిలారని తెలిపారు. మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అభినవ సర్దార్ మోదీకి ధన్య వాదములు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వర్గీకరణ పై సానుకూలంగా ఉన్నారని తప్పనిసరిగా రిజర్వేషన్‌లు మన రాష్ట్రంలో అమలు చేసితీరుతామని చెప్పిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఎస్సి వర్గీకరణ సాధించిన సందర్భంగా కొత్తకోట లో అభినందన సభ జరుపుకుందామని అందుకు పట్టణ నాయకులు ముక్యులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, ఉమ్మడి జిల్లాల మాజీ ఎంఆర్‌పిఎస్ అధ్య క్షులు మిషేక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయేజ్, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, అయ్యన్న, సుభాష్, మాజీ జడ్పీటీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, గొల్లబాబు, నెహ్రూ, వినోద్, బీజేపీ నాయకులు రాజమౌళి ముదిరాజ్, వికాస్, చింటూ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరి చేయండి



హైదరాబాదులో సీఎండీని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

**ఆత్మకూర్ ఆగష్టు2 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని దేవరపల్లి చిన్న కడుమూరు గ్రామాలకు తక్షణమే విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరి చేయాలని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి శుక్రవారం రోజు హైదరాబాదులో విశాఖ సిఎండి ముజఫర్ ఫరోకింది కలిసి విద్యుత్తు చేశారు. ఉమ్మడి మండలంలో దేవరపల్లి లో ఓల్టేజి సమస్యతో అటు రైతులు ఇటు గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసి సమస్యను తీర్చాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సిఎండిని కోరారు. ఎందుకనగా సీఎండి ముజఫర్ పరువుకి బదిలిస్తూ వీలైనంత తొందరగా పై రెండు గ్రామాలకు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. సీఎం కలిసిన వారిలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీతాపారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజుగౌడ్, మొత్తం నియోజకవర్గ యువజన కాంగ్రెస్‌అధ్యక్షులు తులసిరాజుయాదవ్, కాంగ్రెస్ నాయకులుజగన్మోహన్‌రెడ్డి, మహమూద్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# స్కూల్ భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కొత్తకోట ఆగష్టు 2 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం రామనంతపురం గ్రామంలో అతి పురాతనమైన స్కూల్ భవనాన్ని ఎలాంటి అనుమతి తీసుకోకుండా గ్రామానికి చెందిన కొందరు భవనాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని పరుశరాములు, శివుడు, లక్ష్మణ్, కురుమన్నలు కలిసి మండల విద్యాధికారి కృష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రాజ రామేశ్వరరావు పాఠశాల కోసం భవనాన్ని నిర్మించారని అట్టి భవనంలో కొన్ని ఏండ్లు పాఠశాల కొనసాగిందని గుర్తు చేశారు. గ్రామానికి చెందిన కొందరు గ్రామపంచాయతీ అనుమతి కానీ విద్యాధికారుల దగ్గర నుండి కానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వారి స్వ లాభం కోసం పాఠశాల భవనాన్ని కూల్చి వెయ్యడం జరిగిందని వివరిం చారు. అతి పురాతమైన భవనానికి సంబంధించిన రాతిని స్వాధీనం చేసుకొని కూల్చేసిన స్థలాన్ని కబ్జా కాకుండా అదే రాతితో ప్రహరీ గోడను నిర్మించాలని అధికారిని కోరారు. అలాగే భవనాన్ని కూల్చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పిజి కళాశాల వసతులపై తనిఖీ





**జడ్చర్ల, ఆగస్టు 02 ప్రభాతవార్త:** జడ్చర్లలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ పిజి కళాశాలలో నిర్వహిస్తున్న పిజి వృక్షశాస్త్ర విభాగంలో వసతులను యూనివర్సిటీ బృందం తనిఖీ చేసింది. గత సంవత్సరం ఈ కళాశాలలో పిజీ తరగతులు ప్రారంభించబడ్డాయి. కళాశాలలో పిజి వృక్షశాస్త్ర విభాగానికి సంబంధించిన సదుపాయాలు అన్ని ఉన్నాయా లేదా, లైబ్రరీలో తగినన్ని పుస్తకాలు, ప్రయోగశాలలు, ప్రయోగాలకు సంబంధించిన సామాగ్రి తరగతి గదులు వంటివి ఉన్నాయా లేదా చూడడానికి పాలమూరు విశ్వవిద్యాలయం ఇంచార్జి రిజిస్టర్ మధుసూదన్‌రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాధిపతి ఆచార్య రమాదేవిలు విచ్చేశారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ సుకన్య, వృక్షశాస్త్ర విభాగాధిపతి నర్మదలు సాదర స్వాగతం పలికారు. వీరు కళాశాలలో పిజి కోర్సు కు కావలసిన వసతులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర హెర్బేరియం, జీవ వైవిధ్య పరిశోధనా, విద్యా కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు లత, వాలంటీర్లు రాహుల్, మేఘన, ఇందు, అచల పాల్గొన్నారు.

# మన్యంకొండ శ్రీలక్ష్మివెంకటేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు



**దేవరకద్ర, ఆగస్టు 02 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు శుక్రవారం జరిగింది. హుండీ ఆదాయం మొత్తం రూ. 43,06,774=00 ఆదాయం వచ్చింది. హుండీ లెక్కింపులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరాజు, హుండీ పర్యవేక్షకులు కురుమూర్తిస్వామి, ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, వెంకటాచారి, చంద్రకళారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సత్యసాయి సేవాసమితి, ఐడిబిఐ మహబూబ్‌నగర్ శాఖ మేనేజర్‌రాజవర్ధన్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాగి వాహనం నడిపిన వారికి జైలు శిక్ష

**వనపర్తి టౌన్ ఆగష్టు2, ప్రభాతవార్త :** మద్యం తాగి వాహనం నడుపుతూ తనిచెలో పట్టుబడిన వ్యక్తులకు జైలు శిక్ష విధించారు. పోలీసుల వివరాల ప్రకారంగా వనపర్తి పట్టణ పోలీస్ స్టేసన్ పరిధిలో ఐదు మందికి 1000 రూపాయల జరిమానా విధించారు. ఒక్కరికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై జయన్న తెలిపారు, పోలీసుల వివరాల ప్రకారంగా పోలీస్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయగా మద్యం సేవించి బండ్లను నడిపినందుకు వారిపై కేసులు నమోదు చేశాం చట్ట ప్రకారంగా శిక్షకు అర్హులుగా ప్రకటించినా జిల్లా కోర్ట్ వారిపై జరిమానా విధించారు. వారితో పాటు మరొక వ్యక్తి వ్యక్తికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1000/- జరిమానా విధించిన వారి వివరాలు సందీప్ కుమార్ తండ్రి రాములు, వనపర్తి తిరుపతయ్య తండ్రి నారాయణ గ్రామం పొలికేపాడు, గోపాల్‌పేట మండలం రాములు తండ్రి చంద్రయ్య, మణిగిల్ల గ్రామం, రాజు తండ్రి హన్మంత్ రాయినిపల్లి పాన్‌గల్ మండలం, కె రాములు తండ్రి సాయిలు బండపల్లి పాన్‌గల్ మండలం వీరికి 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. డ్రంకన్ డ్రైవ్ కేసులో దోషి గా ఎం.రాజు తండ్రి చంద్రయ్య, పొలికేపాడు గ్రామంగోపాల్‌పేట మండలం2రోజులు సాధారణ జైలు శిక్ష విధించారు.

# తండాలో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు

## భయాందోళనకు గురైన తండా వాసులు



ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న నానావత్ సీతమ్మ

**వనపర్తి రూరల్ ఆగష్టు 2 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా చిన్న గుంటపల్లి తూర్పు తండాలో నాటు తయారు చేస్తున్నారు అని ఎక్సైజ్ పోలీసు తనిఖీల్లో భాగంగా నాటు సారా పై పోలీసుల దాడులు నిర్వహించారు. ఆకస్మాత్తుగా దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది తాండా వాసులకు భయాందోళనంగా గురి చేశారు. అందులో భాగంగా తూర్పు తాండకు చెందిన నానావత్ సీతమ్మ భర్త లాలును ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ వారి వాహనంలో ఎక్కించుకున్నారు, ఆందోళనకు గురైన ఆమె మతి స్థిమితం లేకుండా పడిపోవడం జరిగింది, హుటాహుటిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది తండా వాసులకు ఈ విధమైన చర్యలు చేపట్టడంతో విస్మయానికి గురిచేస్తుంది అని కొందరు తెలిపారు.

# 10 గంటల్లో దొంగను పట్టుకున్న పెబ్బేరు పోలీసులు

## వివరాలు వెల్లడించిన ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి



**పెబ్బేర్ ఆగష్టు2 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో జులై 31 రోజు పరమేష్ కిరణం షాప్ పక్కన పాప ఉంది ఇదే అదునుగా చూసిన ఇంటి పక్కన అబ్బాయి చుక్క శ్రీకాంత్ తండ్రి ఎల్ల స్వామి వారి ఇంట్లోకి వెళ్లి బీరువాను పగలగొట్టి, రెండున్నర తులాల నాను, రెండు చిన్న ఉంగరాలు మూడు తులాల వెండి గొలుసు తీసుకెళ్లినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కేసును పిటిషన్ ఇచ్చిన 10 గంటల్లోనే పెబ్బేరు పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీనికి సహకరించిన కానిస్టేబుల్ కృష్ణ, రవి ఇద్దరు కానిస్టేబుల్‌లకు డిఎస్పి అభినందించారు. ఈ నిందితుని రిమాండ్ పంపించడం జరిగింది.

## మహిళా అభ్యున్నతికి కృషి చేస్తాం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2 ప్రభాతవార్త: మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో ఖాజా మిషన్, బటన్ మిషన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు స్వయ కృషితో ఎదినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని,మహిళా సాధికారతకోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు నిధులు, శక్తి క్యాంటీన్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.అంతకముందు మహబూబ్‌నగర్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నర్సింహులు, ఎంపీడీవో కరుణశ్రీ, ఏపీవో మాధవి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి,నాయకులు సుధాకర్‌రెడ్డి,బెజ్జుగం రాఘవేందర్ పాల్గొన్నారు.

## సమాజానికి దిక్సూచి లాంటివారు ఉపాధ్యాయులు

-ఉద్యోగ విరమణ పొందిన జైపాల్‌రెడ్డికి ఘన సన్మానం



పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: సమాజానికి దిక్సూచి లాంటివారు ఉపాధ్యాయులని, ఉత్తమ సేవలతోనే మంచి గుర్తింపు వస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో శుక్రవారం వెల్దండ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న జైపాల్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన జైపాల్‌రెడ్డి పాఠశాలలోని విద్యార్థులకు చక్కని బోధన అందించి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు.ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్యను పెంచి విద్యార్థులను చదువుల్లో రాణించేలా తయారు చేశారన్నారు.

**ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : డీఈఓ గోవిందరాజులు**

చిన్నారులకు విజ్ఞానం అందించి సమాజం వైపు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని డీఈఓ గోవిందరాజులు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన జైపాల్‌రెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓశంకర్‌నాయక్, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ పి. దేవేందర్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రావణ్, నాగభూషణం, రవి, శోభన్‌బాబు, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

## సుప్రీం తీర్పుపై ఎమ్మార్పీఎస్ సంబురాలు



వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు 7మందితో కూడిన జడ్జీల ధర్మాసనం తీర్పు వెలువరించడంతో ఎమ్మార్పీఎస్ మండల ఆధ్వర్యంలోఅంబేద్కర్ విగ్రహంవరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఏకాభిప్రాయంగా అనగారిన వర్గాల షెడ్యూల్డ్ ఉప కులాలను వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పునివ్వడం గొప్ప అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్, పుల్లయ్య, పుష్పగిరి, అశోక్, కిష్టాలు, రమేష్, ఎర్ర శ్రీను,సత్యం, మైసయ్య, రాజు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంను నిర్లక్ష్యం చేసే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల ఆగష్టు 2,ప్రభాతవార్త: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే ,అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ హాల్ నందు స్వచ్ఛదనం పచ్చదనం పై అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5 నుండి 09 వ తేదీ వరకు కొనసాగనున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అన్ని గ్రామ పంచాయతీలు మున్సిపాల్ పట్టణాలలోని వార్డులలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు.ఆయా శాఖల అధికారులు ,క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచూస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కార్యదర్శి.ఆశా కార్యకర్త వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్య క్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు తక్షణమే సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను స్థానిక నాయకులను యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు ఆరోగ్య కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ వర్గాల వారందరు స్వచ్ఛదనం పచ్చదనంలో పలుపంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ గారావు,ఆర్‌డిఓరామ్ చందర్,జెడ్పిసిఈఓ కాంతమ్మ,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపాల్ కమిషనర్లు.మండల స్థాయి అధికారులు స్పెషల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

## మెడికల్ కళాశాల పనులను..

# ఆగస్టు 15 నాటికి సిద్ధం చేయాలి

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 02 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నూతన భవనాన్ని వైద్య విద్యార్థుల తరగతుల నిర్వహణకు అన్ని విధాల ఆగస్టు 15వ నాటికి సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. ఊయ్యాలవాడ సమీపంలో 25 ఎకరాల్లో రూ.166కోట్లతో నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల, భవనం మెడికల్ కళాశాల విద్యార్థుల ప్రొఫెసర్ల వసతి గృహాలు భవన నిర్మాణ పనులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మితమవుతున్న మెడికల్ కళాశాల తరగతి గదుల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ప్రస్తుతం గత రెండు బ్యాచులకు చెందిన మొదటి, 2వ ఎంబీబీఎస్ తరగతులు ప్రస్తుతం భవనంలో నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరానికి మెడికల్ కళాశాలకు మరో 150 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ తరగతులు ఈ యేడాది సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని, ఈ దృష్ట్యా యుద్ధ ప్రతిపాదికన మెడికల్ కళాశాల భవనం, వసతి గృహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో తరగతి గదులు, ల్యాబ్, ఆధునిక వసతులతో నిర్మించిన ప్రొఫెసర్ గదులు, కిచెన్, హస్టల్ రూమ్స్,



నూతన భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

టాయిలెట్స్,వాటర్ పైపింగ్ సిస్టం,ఎలక్ట్రిసిటిని కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులు 90శాతం పూర్తయ్యాయని, చిన్న చిన్న చివరి దశ పనులు ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన మెడికల్ కళాశాల భవనంలో 750 మంది విద్యార్థులు చదువుకునే విధంగా భవననిర్మాణం, తరగతి గదుల నిర్మాణంతో చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ ప్రిన్సిపాల్‌తో సమావేశమై వైద్య కళాశాలలో కావాల్సిన వసతుల ఏర్పాట్లు, వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్



డ్రై డే కార్యక్రమంలో పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 02 ప్రభాతవార్త: పట్టణంలో ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగగా ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన అందించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డేలో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని 7వ వార్డు ఊయ్యాలవాడలో జరగుతున్న డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, వార్డుల్లో ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుండగా జిల్లా కలెక్టర్ సైతం డ్రై డే ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఊయ్యాల వాడలోని సుగుణమ్మ,లక్ష్మమ్మ, పెంటమ్మల ఇండ్లు పరిసరాలను కలెక్టర్ పరిశీలించి ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది ఇంటికి వచ్చి అవగాహన కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి చిప్పలు, పాత కుండలు, పాత టైర్లు ఇంటి ప్రాంగణంలో లేదా ఇంటిపై కప్పుపై పడేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుందని, ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుంచి తమకు తాము కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డెంగ్యూ వ్యాప్తినినిరోధించడానికి సురక్షితమైన పారిశుధ్య పద్దతులను ప్రోత్సహించడం మరియు కొనసాగించడం,తద్వారా పారిశుధ్యం ప్రాముఖ్యతను తెలియజేస్తూ శుక్రవారం డ్రై డే పై జిలా యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహిస్తుందనిచెప్పారు.నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్‌నరేష్‌బాబు,మున్సిపల్‌చైర్మన్ కల్పన, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీకార్యకర్తలు,మున్సిపల్ సిబ్బందికలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి గ్రామము పరిశుభ్రంగా పచ్చదనంతో కళకళలాడాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 2 ప్రభాతవార్త : ఆగష్టు 5 నుండి 9 వరకు వనపర్తి జిల్లాలో జరిగే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో కార్యక్రమ అమలు పై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సమావేశం నిర్వహించి విధి విధానాలు తెలియజేశారు. ప్రతి గ్రామము పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడే విధంగా చేయడానికి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించింది అన్నారు. ఆగష్టు 5 నుండి, 9 వరకు ప్రతి రోజు పారిశుద్ధ్యం, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తూ రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఆగష్టు 5వతేదీన ప్రారంభ రోజుఅధి కారులు, ప్రజాప్రతినిధులు, యువతను భాగస్వాములను చేస్తూ ఒక ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలో ఒక గోడపై స్వచ్ఛదనం పచ్చ దనం ప్రతిబింబించే విధంగా చిత్రలేఖనం చేయించాలి.విద్యార్థులతో వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించాలి.ప్రజలు చెత్తను ట్రాక్టర్ లో కాకుండా వీధుల్లో వేసే ప్రాంతాలను గుర్తించాలి. మొక్కలు నాటాలి.

**ఆగష్టు 6 నాడు తాగునీటిపై కార్యక్రమం:** గ్రామంలోని అన్ని తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలి. నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. చెరువు కట్టల పొడవునా మొక్కలు నాటించాలి. సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించాలి. 300 గజాలు ఆపైన స్థలంలో నిర్మించిన గృహాలకు ఇంకుడు గుంతలు ఉన్నాయా అని పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి. ఆగష్టు7 న మురుగు కాలువలు శుభ్రం..గ్రామం,మున్సిపాలిటీల్లోఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల్లో నిలువ నీరు లేకుండా చేయించాలి. ఒక వేళ నీరు తొలగించలేని పక్షంలో ఆయిల్‌బాల్ వేయడం, గంబుజియ చేపలు, వదలడం వంటివి చేయాలి. ఓపెన్ ప్లాట్లలో ఉన్న పిచ్చి మొక్కలు, మురికిని శుభ్రం చేయించాలి. ప్లాటు యజమాని శుభ్రం చేయించిన పక్షంలో అధికారులు శుభ్రంచేయించి జరిమాన వెయాలి.రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్పించడం, మరమ్మతులు చేయించాలి.ఆగష్టు 8 నాడు ఆరోగ్య దినోత్సవం..ఆరోగ్య రీత్యా సీజనల్ వ్యాధుల పై పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించాలి. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి అనేది చర్చిం చాలి. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే నిర్వహించాలి. వీధి కుక్కలను నియంత్రించడానికి పశు వైద్యుల ద్వారా కుక్కలను సంతాన నియంత్రణ శాస్త్ర చికిత్సలు చేయించాలి.ఆగష్టు 9న డ్రైడే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ..ప్రభుత్వ భవనాల పరిసరాలు శుభ్రం చేయించడం, పాడుబడిన ఇళ్ళు, రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. పచ్చ దనంలో భాగంగా అయిదు రోజులు స్థలం దొరికిన ప్రతి చోట మొక్కలు నాటడం, ప్రతి ఇంటికి పళ్ళ మొక్కలు ఇచ్చి వాటిని నాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ఊరికి స్వాగత మార్గంలో,ఊరి చివరిభాగంలో రోడ్డుకు ఇరుపైపులా పెద్ద చెట్లు నాటించాలి.ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇవ్వాళ రేపు మండల గ్రామ స్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలి. ప్రజలను భాగస్వాములు చేయాలి. ఆదివారం సాయంత్రం అన్ని గ్రామ పంచాయతీల్లో దండోరా వేయించాలి. చెత్త సేకరించి ట్రాక్టర్, ఆటోల ద్వారా మైక్ ప్రచారం నిర్వహించాలి. ప్రతి అధికారి, సిబ్బంది ఈ కార్యక్రమ అమలు పై ప్రణాళిక ప్రకారం కృషి చేసి స్వచ్ఛ వనపర్తి దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్‌గంగ్వార్, జిల్లా అధికారుల,మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు , మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.



జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల టౌన్ ఆగష్టు2 ప్రభాతవార్త: గద్వాల మండలంలోని అనంతపూర్ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి 10 వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు తమ పుస్తకాలలో ఉన్న పాఠాలను సరిగా చదవకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. విద్యార్థులంతరికీ నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తపరిచారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజు ఏకరూప దుస్తులను ధరించే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి కొలతల ప్రకారం రెండు జతల యూనిఫామ్ తుస్తులను వెంటనే అందించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిష్టర్ ను పరిశీలించి విద్యార్థుల హాజరు తక్కువగా ఉండడం పట్ల కారణాలను ప్రధాన ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులు పొలం పనులకు పంపకుండా తల్లిదండ్రులకు సూచించాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలి ప్రస్తుత వానకాలం సీజన్ లో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనుల పై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా చూడాలని, మురికి కాలు వలు, గుంతలలో దోమలు ప్రబల కుండా ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా క్లోరోనేషన్ చేయా లని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు.గ్రామంలో ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించి మా మూలు జ్వరాలకు అక్కడికక్కడే ముందులు అందజేయాలని ఆశ, అంగన్వాడీలకు సూచించారు.ఈ కార్యక్రమంలోల ఎంపీడీవో ఉమాదేవి, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ రమణ, గ్రామ కార్యదర్శి రాధా, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్

## సంస్థగతంగా ప్రతి బూతల్‌లో బీజేపీ బలపడాలి

వెల్దండ, ఆగస్టు 02 ప్రభాతవార్త: ప్రతి బూత్‌లో బీజేపీ పార్టీ సంస్థగతంగా బలపడినప్పుడే ఎన్నికల్లో గెలువడం సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మంగ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యానాయక్ హజరై మాట్లాడుతూ సీఎం కల్వకుర్తి పర్యటనలో పట్టణాభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని రంగారెడ్డికి తరలించడం ఏ మాత్రం తగదని, కల్వకుర్తి ప్రాంతానికి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడి వలె పనిచేసి స్థానిక ఎన్నికల్లో బీజేపీ కైవసం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రెడ్డి, శ్రీనివాసాచారి,రాజేందర్‌రెడ్డి, రామస్వామి, జంగయ్యయాదవ్, మోహన్‌రెడ్డి, బాలస్వామి, శశిధర్‌రెడ్డి, వెంకటయ్యతో పాటు శక్తిబూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మాజీ సర్పంచుల అరెస్ట్

భూత్పూర్,ఆగస్టు 2,ప్రభాతవార్త: తమ పదవీకాలంలో గ్రామాలకు ప్రభుత్వం నిర్దేశించిన పనుల్ని తాము సొంత డబ్బులతో పూర్తి చేయగా తమ పదవీ కాలం పూర్తయినప్పటికి ప్రభుత్వం ఇంత వరకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, పెండింగ్ బిల్లుల సమస్యలపై రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో భూత్పూర్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆకుల వెంకటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం చలో అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రయత్నించగా భూత్పూర్ పోలీసులు అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో భట్టుపల్లి ఏవీఆర్ కాలనీ మాజీ సర్పంచ్ అంజనేయులు నాయక్,శేరుపల్లి(హెచ్) మాజీ సర్పంచి బోల శేఖర్, కొత్తూర్ మాజీ సర్పంచి యాదయ్య తదితరులు ఉన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల నాస్ శిక్షణా తరగతులు

భూత్పూర్,ఆగస్టు 2,ప్రభాతవార్త : గడిచిన రెండు రోజులుగా ప్రాథమిక విద్యను పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు నిర్దేశించిన నాస్ శిక్షణా తరగతులు మిగిశాయి.విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు,విద్యా కౌశలాలను పెంపొందిం చేందుకు ఉపాధ్యాయులకు భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో రెండు రోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ నాస్ శిక్షణా తరగతులకు నాస్ రిసోర్స్ పర్సన్‌గా రవిచంచల వ్యవహరించగా,మండల నోడల్ ఆఫీసర్ సంగీత హాజరై ఉపాధ్యాయులకు తగిన సూచనలిచ్చారు.పరిశీలకులుగా జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఆనందమ్మ,లక్ష్మినారాయణ, లావణ్య వ్యవహరించారు. శిక్షణా తరగతులకు మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అద్దాల పంపిణీ

మహబూబ్‌నగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ పాలమూరు, రాంరెడ్డి ఐ ఆస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఏనుగొండ జెడ్పీ హై స్కూల్‌లో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 180 మంది చిన్నారులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.చాలా మంది చిన్నారులు పాఠశాల దశలోనే కంటి చూపు లోపంతో భవిష్యత్‌లో మరింత కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి ఇబ్బందులు రాకుండా విద్యార్థి దశలోనే కంటి పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంలో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## ఆవంచలో డిజిటల్ తరగతులు ప్రారంభం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 2 ప్రభాతవార్త: తిమ్మాజిపేట మండలం ఆవంచలోని మండలం పరిషత్ సెంట్రల్ ప్రైమరీ డిజిటల్ తరగతులు ప్రారంభించారు. విద్యాస్వేచ్ఛ, యువ జాగృతి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో సుమారు రూ.1,10,000తో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను డీఎస్పీ బి శ్రీనివాసులు, ఎంఈవో శ్రీనివాసులు విద్యాస్వేచ్ఛా ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ విద్యను మరింత చేరువ చేయడానికి, తరగతులను మరింత సులభంగా అర్థం అయ్యేలా సరళంగా నేర్చుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లాలోని 22ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను దత్తత తీసుకొని వారికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు డిజిటల్ తరగతులను, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేసి విద్యార్థుల ఉన్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. యువజాగృతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలను కార్పొరేట్ చదువులు చదివించడానికి వారి ఆర్థిక స్థోమత సరిపోవడం లేదని, భారంగా మారిందని అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో గురుకుల పాఠశాలల్లో చేర్పించి అనుభవజ్ఞులైనఉపాధ్యాయులచే విద్యనందించడానికి తాము విద్యాస్వేచ్ఛా ఫౌండేషన్ సంస్థతో కలిసి పనిచేస్తునట్లు తెలిపారు. అనంతరం డీఎస్పీ,ఎంఈవోకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శేషగిరిరావు, కార్తిక్, జోసఫ్‌రెడ్డి, యువజాగృతి సభ్యులు పరమేశ్,బాలకృష్ణ,భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పాన్‌గల్ ఆగష్టు2 ప్రభాతవార్త: ప్రభుత్వ చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమాన్ని చేయవలసిందిగ మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఉమాదేవి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ వరకు జరుగు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం కు సంబంధించి రోజువారి కార్యక్రమాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో గ్రామాలలోని ప్రజాప్రతినిధులు స్వయం సహాయక బృందాలు వార్డు కమిటీ సభ్యులు యువకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరినారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, డిప్యూటీ తహశీల్దార్ అశోక్ నాయుడు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే..!

(మొదటి పేజీ తరువాయి)

ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుండగా జిల్లా కలెక్టర్ సైతం డ్రైడే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి చిప్పలు, పాత కుండలు, పాత టైర్లు ఇంటి ప్రాంగణంలో లేదా ఇంటి పై కప్పు పై పడేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుంది. స్వచ్ఛమైన నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక దోమలు లార్వా పెట్టీ వ్యాప్తి చెందుతాయని, ఒకసారి డెంగ్యూ లాంటి వ్యాధి వస్తే లక్షల్లో ఖర్చు చేసుకోవడమే కాకుండా కొన్ని సార్లు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుందని కలెక్టర్ వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. తమ ఇంటి పరిసరాల్లో పాత వస్తువులు లేకుండా చూసుకోవడం, నిలువ నీరు ఎక్కడ ఉండకుండా డ్రైడే రోజు పని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుండి తమకు తాము కాపాడుకోవచ్చని అందుకే ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రైడే ను పకబ్బందీగా నిర్వహించేందుకు ఆదేశాలు జారి చేసిందన్నారు. వచ్చే సోమవారం నుండి స్వచ్ఛదనం, పచ్చదనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జడ్పి సి.ఈ ఓ యాదయ్య,ఆశా వర్కర్లు, అంగన్వాడికార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల ఆగష్టు 2 ప్రభాతవార్త: ఆపరేషన్ ముస్కాన్ దాడులలో 18 మంది చిన్నారులకు విముక్తి కల్పించామని, 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ అన్నారు. సమాజంలోని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరంలో రెండు పార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చులా, వెట్టి చాకిరి చేస్తున్న చిన్నారులను గుర్తించి విముక్తి కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందని, అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ విజయవంతం అయిందని ఎస్పీ తెలిపారు. చిన్నారులకు విముక్తి కల్పించడం కోసం పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్, వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలో జిల్లా వ్యాప్తంగా 18 (బాలలు-11,బాలికలు -7) మంది చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందన్నారు. అందులో 11 మంది బాల కార్మికులకు విముక్తికల్పించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేయడంజరిగిందనీ, ముగురు ఓనర్‌లకు లేబర్ డిపార్ట్‌మెంట్ వారు జరిమానాలు విధించడం జరిగిం దనీ అన్నారు. విముక్తి పొందిన చిన్నారులు తిరిగి చదువుకునేలా చైల్డ్ డిపార్ట్ మెంట్ వారుకృషి చేయడం జరుగుతుందని ఎస్పీతెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా, ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఆయన కోరారు. తరుచు బాలల చేత పనులు చేయిస్తున్నవారిని గుర్తించివారిపై కేసులునమోదు చేయడం జరుగుతుంద న్నారు. వీధి బాలలను,బాల కార్మికులను చూసినప్పుడు,డయల్ -100 లేదా 1098 లేదా స్థనిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.